# పోటీపరీక్షల ప్రత్యేకం (గ్రామీణాభివృద్ధి - ప్రత్యేక సంస్థలు)

గ్రామీణాభివృద్ధికి భారతదేశంలో సంస్థాగతమైన వ్యూహాలు అనుసరించబడినాయి. ఈ వ్యూహాలు వ్యవసాయ రంగంలో అనుకున్న ఫలితాలు ఇవ్వలేదు. గ్రామీణాభివృద్ధిని ఈ కింద ఉదహరించిన ప్రత్యేక సంస్థల కార్యక్రమ వ్యూహం ద్వారా సాధించవచ్చు. 1. సాంద్ర వ్యవసాయ కార్యక్రమం, 2. సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ, 3. సమీకృత గ్రామీణాభి వృద్ధి కార్యక్రమం, 4.జాతీయ గ్రామీణ ఉద్యోగిత కార్యక్రమం.

## సాంద్ర వ్యవసాయ కార్యక్రమం

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdqrr7Jhup5fdnvGw

ఆహారోత్పత్తిని అధికం చేయడానికి 1960లో ప్రాధాన్యత ఇవ్వబడింది. 1960-67లో దేశంలో వ్యవసాయోత్పత్తి తక్కువగా వున్న కొన్ని పరిమిత జిల్లాలలో సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం ప్రవేశపెట్టారు. దీనిని ఐఎడిపి అంటారు. దీనినే ప్యాకేజ్ ప్రోగ్రామ్ అని కూడా అంటారు. 1964 మార్చిలో సాంద్ర ఆహారోత్పత్తిని పెంచడం ఈ కార్యక్రమం ప్రధానోద్దేశం. అధిక వ్యవసాయోత్పత్తికి ప్రయత్నాలను కేంద్రీకరించే వ్యూహాన్ని వ్యవసాయాభివృద్ధికి నూతన వ్యూహం అంటారు. అధిక దిగుబడినిచ్చే వంగడాలకు ప్రాధాన్యం ఇవ్వడం, మంచి విత్తనాలను వాడటం, స్వల్పకాలిక పంటలను ప్రవేశపెట్టడం, బహుళ పంటల కార్యకలాపాలను విస్తరింపజేయడం, నీటివనరులను సమర్థవంతంగా వినియోగించడం, సహాయ ఆహార వస్తువులు అయిన బంగాళదుంపలు, ఇతర దుంపల ఉత్పత్తి పెంచడం మొదలైనవి నూతన వ్యూహం యొక్క ముఖ్య లక్షణాలు. ఈ వ్యూహం ఫలితంగా పంటల తీరులో మార్పులు వచ్చాయి. వ్యవసాయ సాంకేతిక విజ్ఞానం యొక్క ప్రాముఖ్యత

పెరిగింది. సాంఘిక న్యాయం వంటి ఇతర లక్ష్యాలను సాధించడంలో ఈ వ్యూహం తోడ్పడలేదు. ఈ వ్యూహం గ్రామీణ ప్రజల ఆదాయ సంపదలలో అసమానతలను అధికం చేసింది. ఈ లోపాలను తొలగించి, వ్యక్తి ప్రధానంగా పనికి ఆహార పథకాన్ని, ఉద్యోగిత పూచీ పథకం ఈ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టవలసి వచ్చింది.

## చిన్న, సన్నకారు రైతుల అభివృద్ధి (ఎస్ఎఫ్‌డిఎ)

సన్నకారు రైతుల జీవన పరిస్థితులు మెరుగుపరచాలని 1988-89లో డిమాండ్ మొదలైంది. అందుకు భారత ప్రభుత్వం బి.వెంకటప్పయ్య అధ్యక్షతన అఖిల భారత గ్రామీణ పరపతి సమీక్షా సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘం చేసిన సిఫార్సులను అనుసరించి గ్రామీణ పేదరికాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆదాయ వ్యయాల్లో గల వ్యత్యాసాలను తొలగించడానికి సన్నకారు రైతుల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి సన్నకారు రైతులు ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం. సన్నకారు రైతులకు అవసరమైన అధిక దిగుబడినిచ్చే వంగడాలను సాంకేతిక పరికరాలను చేకూర్చి పరపతిని అందజేయడం. వ్యవసాయం ఆర్థికంగా లాభసాటిగా ఉండడం వంటి మార్గాలను పరిశీలించడం మొదలైనవి సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ప్రధాన ఆశయం.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEr0Qrr7Jhup5fdmvGw

నాల్గో పంచవర్ష ప్రణాళిక ప్రారంభదశలో 46 ఎస్ఎఫ్‌డిఎ పథకాలు దేశంలోని 22 రాష్ట్రాలు మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరింపజేయబడింది. ఈ సంస్థ ఆశయాలు గొప్పగా ఉన్నప్పటికీ ఆచరణలో విఫలమయ్యాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాలు ఎవరికోసం

ఉద్దేశించబడినాయో వారు కాక పలుకుబడి గల సంపన్న రైతులే లాభం పొందారు. ఈ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు, ఇతర సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు మధ్య సమన్వయంలో లోపించింది. ఈ సంస్థ కార్యక్రమాల్లో అతి వ్యాప్తి ప్రధానమైన లోపం.

## సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు (ఐఆర్‌డిపి)

గ్రామీణాభివృద్ధి సాధించడానికి పేదరికాన్ని నిర్మూలించడానికి ఏర్పాటు చేయబడిన ప్రత్యేక ఏజెన్సీల వ్యూహాలలో సమీకృత గ్రామీణాభివృద్ధి పథకం ఒకటి. ఎస్ఎఫ్‌డిఎలోని లోపాలను సరిదిద్దాలనే ఉద్దేశంతో సమీకృత గ్రామీణాభివృద్ధి పథకాన్ని 1976-77లో ప్రవేశపెట్టారు. వ్యవసాయోత్పత్తిని అధికం చేయడంద బడుగువర్గాల ఆదాయాల పెరుగుదలకు కృషి చేయడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, స్థానిక వనరులను, నిపుణతలను ఎక్కువగా ఉపయోగించుకోవడం, స్థలసంబంధ విద్యుక్త ఆర్థిక, ఇతర కార్యకలాపాలను వరుస క్రమంలో ఐక్యీకరణ చేయడం మొదలైనవి. ఐఆర్‌డిపి ఆశయాలు సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ, చిన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, క్షామపీడిత ప్రాంతాల కార్యక్రమం, జాతీయ గ్రామీణ ఉద్యోగితా కార్యక్రమం, ఎడారి అభివృద్ధి కార్యక్రమాలు వంటి వివిధ సంస్థలు నిర్వహించే అన్ని కార్యక్రమాలు ఐఆర్‌డిపి కిందకి తీసుకొచ్చారు.

1996-97 వరకూ ఐఆర్‌డిపి పథకం 108.2 మిలియన్ల కుటుంబాలకు విస్తరించింది. అయినప్పటికీ ఈ పథకం ఆశిం చిన ప్రయోజనాలను పొందలేకపోయింది. ఈ పథకాలు మహా రాష్ట్ర పంజాబ్ వంటి రాష్ట్రాలలో సమర్థవంతమయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో

https://t.me/joinchat/AAAAAEfqQrr7Jhup5TdnvGw

నిరాశాజనకంగా పనిచేస్తున్నాయి. చాలీచాలని పాలనా యంత్రాంగం ఉండటం, అధికారుల బదిలీలు, సుశిక్షితులైన ఉద్యోగులు లేకపోవడం పేదవారిని గుర్తించడంలో అవలంభించాల్సిన సూచనా ప్రమాణాలను నిర్లక్ష్యం చేయడం, ప్రజలకు ఈ పథకాల గురించి సరైన అవగాహన లేకపోవడం, రుణాల మంజూరులో జాప్యం, లాభదాయకంకాని పథకాలను చేపట్టడం, ప్రయోజన కర్తలు తాము పొందిన రుణాలను దుర్వినియోగం చేయడం వంటి ఎన్నో లోపాలు ఐఆర్‌డిపిలో ఉన్నాయి.

## జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎన్ఆర్‌డిపి)

గ్రామీణాభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక సంస్థల వ్యూహాలలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఒకటి. భారతదేశ వ్యవసాయ రంగంలో నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగితలు ప్రధాన సమస్యలు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉద్యోగిత కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఒక వ్యూహాన్ని అవలంభించింది. దీన్నే పనికి ఆహార పథకం అంటారు. వ్యవసాయ కూలీలకు పనిని కల్పించి, వారికి డబ్బుగాక ఆహార ధాన్యాలను వేతనంగా చెల్లించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

1980లో పనికి ఆహార పథకం కొన్ని మార్పులతో జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా మార్పు చెందింది. ఈ పథకం గ్రామాల్లోని చెరువులు, బావుల తవ్వకం, సామాజిక అడవుల పెంపకం, గ్రామీణ రోడ్ల నిర్మాణం, పాఠశాలల భవనాల నిర్మాణం, నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం మొదలైన కార్యక్రమాలను చేపట్టి.. గ్రామీణ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నది. ఈ పథకం నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆహార

ధాన్యాలను కేటాయించింది. ఐఆర్‌డిపి నిర్వహించే బాధ్యతను పంచాయితీరాజ్ వ్యవస్థలకు అప్పగించింది. ఈ పథకం ద్వారా 50.6% వ్యవసాయ కూలీలు లాభం పొందారు. అయితే ఈ పథకం ఆశించిన మేరకు లాభాలను పొందలేకపోయింది. ఇందుకు అనేక కారణాలున్నాయి. అవి.

1. ఈ పథకం పట్ల రాష్ట్రాల వైఖరి ప్రోత్సాహకరంగా లేకపోవడం.

2. ఈ పథకం యొక్క పరిధి స్వల్పంగా ఉండడం.

3. ఇది ఐఆర్‌డిపిలో కాక వేరుగా ఉండడం.

4. ఇది శాశ్వత ఉద్యోగావకాశాలను కల్పించలేకపోవడం.

అభివృద్ధిని, సామాజిక మార్పులను సాధించడానికి ఏర్పరచిన పంచాయితీరాజ్ సంస్థలు అనుకున్నన్ని ఫలితాలు ఇవ్వలేకపోయాయి. అందుకోసం ప్రభుత్వం, సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ, చిన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ, సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం వంటి ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేసింది.

## ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్)

రక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (టిపిడిఎస్) అనే కొత్త పేరుతో పంపిణీ వ్యవస్థ 1997 జూన్ 1న ప్రారంభమైంది. గ్రామాల్లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వ్యవసాయ కూలీలు, చేతి పనివారు, కుమ్మరి, వడ్రంగి మొదలైనవారు పట్టణ ప్రాంతాల్లోని మురికివాడల్లో నివాసితులు, దినసరి జీతగాళ్లు అయిన రిక్షా కార్మికులు, కూలీలు, పూలు, పళ్ల వ్యాపారాలు పోర్టర్లు ఈ పథకం కింద లబ్ధిదారులుగా గుర్తించబడతారు.

విద్యా విజ్ఞాన వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jlub5fdmvGw

ఈ పథకం ప్రకారం రేషన్ కార్డులపై 10 కేజీల తిండి గింజలను సరఫరా చేస్తారు. ప్రత్యేక రాయితీలపై సరుకులను సరఫరా చేస్తారు. ప్రత్యేక రాయితీలపై సరుకులను సరఫరా చేస్తారు. పిడిఎస్ కింద గోధుమలు ఒక కిలో రూ.2.5లకు, బియ్యం ఒక కిలో రూ.3.50లకు నలుగురు సభ్యులున్న కుటుంబానికి సరఫరా చేస్తారు. గోధుమ, బియ్యంతోపాటు ఇతర నిత్యావసర వస్తువులైన చక్కెర, కిరోసిన్, మంచినూనె, పప్పు ధాన్యాలు, సబ్బులు మొదలైనవి సరఫరా చేస్తారు. ఇతర వర్గాల ప్రజలకు పిడిఎస్ ద్వారా గోధుమలు కిలో రూ.4.50లు, సాధారణ రకం కిలోబియ్యం రూ.5.750 చొప్పున విక్రయిస్తారు. పిడిఎస్ ద్వారా దాదాపు 32 కోట్ల మంది పేద ప్రజలు లబ్ధి పొందుతున్నారు. ఈ పథకం ద్వారా బలహీనవర్గాల వారు ఆకలిచావుల నుంచి రక్షించబడుతున్నారు.

విద్యా-విజ్ఞాన-వార్తా సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw

## సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ

దీనినే ఐటిడిఎ అంటారు. ఐటిడిఎ అనగా ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజన్సీ (సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ) అని అర్థం. గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం సూచనలు చేయడానికి ప్రణాళికా సంఘం షిల్స్ ఎబ కమిటీని నియమించింది. ఈ కమిటీ సూచన మేరకు పై సంస్థ ఏర్పాటు చేయబడింది. గిరిజనుల జనాభా 50 శాతం కంటే ఎక్కువ ఉన్న ప్రాంతాలను ఐటిడిఎ ప్రాంతాలుగా పరిగణించారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఐటిడిఎని నెలకొల్పారు. పదో పంచవర్ష ప్రణాళికా కాలంలో 5,000 జనాభాలో 50 శాతం కంటే ఎక్కువ గిరిజనులున్న ప్రాంతాలను ఈ పథకం కింద అభివృద్ధి చేశారు. గిరిజనుల పేదరికాన్ని నిర్మూలించేందుకు ఐటిడిఎ తోడ్పడుతుంది. గిరిజనుల సంక్షేమాన్ని,

గిరిజనుల భూములను ఇతరులు ఆక్రమించడం వంటివి చూస్తుంది. గిరిజనుల శ్రమకు తక్కువ వేతనాలిచ్చి, దోచుకోకుండా చూడడం, గిరిజనులలో అక్షరాస్యతను పెంపొందించడం, గిరిజన ప్రాంతాలలో రవాణా, వైద్య, ఆరోగ్య సదుపాయాల్ని కల్పించడం మొదలైనవి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ముఖ్య లక్ష్యం.

## ఆంధ్రప్రదేశ్‌లో జన్మభూమి కార్యక్రమం

గ్రామాణాభివృద్ధిలో 'జన్మభూమి' అనే నూతన భాగస్వామ్య దృక్పథాన్ని 1995 సంవత్సరంలో ఎన్.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రూపొందించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో సామాజిక అభ్యున్నతిని సాధించాలనే ఉద్దేశ్యంతో రూపకల్పన చేసిన పథకమే ఈ జన్మభూమి కార్యక్రమం. దేశంలో ప్రప్రథమంగా ఈ రకమైన పథకానికి శ్రీకారం చుట్టిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుంది. జన్మభూమి కార్యక్రమం ప్రధానంగా గ్రామీణ ప్రజల శ్రమదానానికి సంబంధించింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు స్వచ్ఛంధంగా తమ అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తారు. ఈ కార్యక్రమం ఒక ఉద్యమం లాంటిది. సమాజ అవసరాలను తీర్చుకునేందుకు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజలను ప్రేరేపించి, ప్రోత్సహించి శ్రమదానం పేరిట అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు పాల్గొనేటట్లు చేస్తుంది. జన్మభూమి కార్యక్రమంలో రోడ్ల నిర్మాణం, చెట్లు నాటడం, మంచినీటి సౌకర్యం, పారిశుద్ధ్య పనులు, భవనాల మరమ్మతులు, మహిళల అభ్యున్నతికి పథకాలు, చెక్‌డ్యాములు, సిమెంట్ రోడ్ల నిర్మాణం, వయోజన విద్య మొదలైన వాటికి ప్రాధాన్యత ఇచ్చారు.

విద్యా-విజ్ఞాన-వార్త-సమాచారం గ్రూప్
https://t.me/joinchat/AAAAAEdQrr7Jhup5fdmvGw